సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
గురువారం, మే 02, 2024
డిజిటల్




‘తెలంగాణ పోరుగడ్డ మీద పుట్టినోడిని.. కొమరం భీమ్.. చాకలి ఐలమ్మ.. సర్వాయి పాపన్న.. దొడ్డి కొమురయ్య.. వంటి ఎందరో తెలంగాణ పోరాట యోధులు పుట్టిన నేలతల్లి రక్తం పంచుకుని పుట్టినోడిని.. మీ గుజరాత్ పెత్తందార్ల బెదిరింపులకు భయపడెటోడు కాదు ఈ రేవంత్ రెడ్డి’ అని కోరుట్ల జనజాతర సభలో ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాలపై విరుచుకుపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన ‘మోడీ, అమిత్ షా, కేసీఆర్, అరవింద్ లపై ఆరోపణలు గుప్పించారు. దేశంలో 17 సార్లు జరిగిన ఎన్నికలు ఒకెత్తు..ఈ 18వ సారి జరుగుతున్న ఎన్నికలు మరో ఎత్తు అన్నారు. 10 ఏళ్ల పాటు ప్రధానిగా పాలించిన మోడీ తెలంగాణకు చేసిం దేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ అడిగినా.. రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా అడిగినా.. సమ్మక్క సారక్క జాతరకు జాతీయ హోదా’ అడిగినా.. మూసీ నదికి నిధులడిగినా ఇలా ఏది కావాలన్నా ఇవ్వలేదు కానీ ‘గాడిద గుడ్డు’ను ఇచ్చారని ఎద్దేవా చేశారు.

- తెలంగాణ ప్రభ (కోరుట్ల)

# ఖబడ్దార్ మోడీ!

2 లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- నా గడ్డమీదికొచ్చి నన్నే బెదిరిస్తావా?
- మీ గుజరాత్ పెత్తందార్ల బెదిరింపులకు భయపడెటోడిని కాదు



సిరిసిల్ల పట్టణంలోని 21వ వార్డు బీఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎండి జావిద్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వార్డు అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ వేముల రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జావిద్‌తోపాటు వార్డు ఉపాధ్యక్షుడు సుమారు వందమంది కార్యకర్తలు హస్తం పార్టీలో చేరారు. కార్యక్రమంలో గడ్డం విజయ్, ఒద్దేపల్లి నాగరాజు, గజ్జెల్లి మధు, ఒద్దేపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభ ( సిరిసిల్ల)

## కాంగ్రెస్‌లోకి 21వ వార్డు యూత్ ప్రెసిడెంట్



## ఈసీ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి

3 లో..

# ఖబడ్దార్ మోడీ!

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నా గడ్డమీదికొచ్చి నన్నే బెదిరిస్తావా..?
- మీ గుజరాత్ పెత్తందార్ల బెదిరింపులకు భయపడెటోడిని కాదు..



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** 'తెలంగాణ పోరుగడ్డ మీద పుట్టినోడిని.. కొమరం భీమ్..చాకలి ఐలమ్మ..సర్వాయి పాపన్న..దొడ్డి కొమురయ్య..వంటి ఎందరో తెలంగాణ పోరాట యోధులు పుట్టిన నేలతల్లి రక్తం పంచుకుని పుట్టినోడిని.. మీ గుజరాత్ పెత్తందార్ల బెదిరింపులకు భయపడెటోడు కాదు ఈ రేవంత్ రెడ్డి' అని కోరుట్ల జనజాతర సభలో ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాలపై విరుచుకుపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన 'మోడీ, అమిత్ షా, కేసిఆర్, అరవింద్ లపై ఆరోపణలు గుప్పించారు. దేశంలో 17 సార్లు జరిగిన ఎన్నికలు ఒకెత్తు..ఈ 18వ సారి జరుగుతున్న ఎన్నికలు మరో ఎత్తు అన్నారు. 10 ఏళ్ల పాటు ప్రధానిగా పాలించిన మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ అడిగినా.. రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా అడిగినా.. సమ్మక్క సారక్క జాతరకు జాతీయ హోదా' అడిగినా..మూసీ నదికి నిధులడిగినా ఇలా ఏది కావాలన్నా ఇవ్వలేదు కానీ 'గాడిద గుడ్డు'ను ఇచ్చారని ఎద్దేవా చేశారు. తెలంగాణాకు ఏం చేశారని ఓట్లడుగుతున్నారు.? మీకు 400 సీట్లు ఎందుకు ఇవ్వాలి.? మీకు ఈసారి పూర్తి స్థాయిలో మెజారిటీ ఇస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేసి 'అంబానీ–అదానీ'లకు గంపగుత్తగా అమ్మేద్దామని కుట్రలు పన్నుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రిజర్వేషన్ లు రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేయటానికి భారీస్థాయిలో కుట్ర చేస్తున్నట్టు తన దగ్గర పూర్తి సాక్ష్యాధారాలున్నాయని, ఈరోజు హైదరాబాద్లో సాయంత్రం 5.గంటలకు ప్రెస్ మీట్ పెట్టి మీ చిట్టా విప్పుతానన్నారు. నిజాం, రజాకార్లకు పట్టిన గతే బీజేపోల్లకు పడుతుందని అన్నారు.



4 కోట్ల తెలంగాణ ప్రజల్లో 50.లక్షల యువత నా వెంట ఉందని..ప్రజలు ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా, కుల, మత, ప్రాంతాల మధ్య వివక్ష కారణంగా ఎన్నో వేల కుటుంబాలు చిన్నాభిన్నమై చితికిపోయి ఉన్నాయన్నారు. వాళ్లకు మేలు జరిగే రిజర్వేషన్లను కుట్రపూరితంగా రద్దు చేసి గద్దెనెక్కుతామంటే అమాయక ప్రజల ఉసురు ఉప్పెనగా మారి నిజాంకు..రజాకార్లకు పట్టిన గతే మీ బీజేపోల్లకి పడుతుందని విరుచుకుపడ్డారు. తెలంగాణా ఆత్మగౌరవానికి.. గుజరాత్ పెత్తందార్ల ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివని రేవంత్ అన్నారు. ఇక్కడ పక్క ఉరోడు పంచాయతీ పెడితే ఊరుకోని తెలంగాణ పౌరుషం మాది అలాంటిది ఎక్కడో గుజరాత్ నుంచి వచ్చి బెదిరిస్తే ఎలా భయపడతాం..ఖబడ్దార్ మోడీ అని సవాల్ విసిరారు. 10 ఏళ్లు ప్రధానిగా, 04.సార్లు ముఖ్యమంత్రి గా చేసిన మీకు వయసులో పెద్దవారని..తాను వయసులో చిన్నవాడినే అయినా ఒక తెలంగాణ పౌరునిగా ముఖ్యమంత్రి గా మీకు గౌరవం ఇస్తా అంతే గాని ..కేసులు పెడతాం, జైల్లో పెడతామని బెదిరిస్తే భయపడేంత పిరికోడిని కాదని రేవంత్ తేల్చి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్ ను బొంద పెట్టినం ఎందరో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రాణత్యాగం చేసి పోరాడితే సిద్ధించిన తెలంగాణను 10 ఏళ్లు పాలించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని రంగాల్లో విధ్వంసం సృష్టించారని ఆయన మండిపడ్డారు. మరోసారి గెలిపిస్తే దొరల కాళ్ల దగ్గర పడుండి బానిస బతుకు బతికేవారిమన్నారు.దొరల అహంకారానికి ,దాష్టికానికి బలైన వారి ఆగ్రహానికి అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్ నడుం విరిగి మూలనపడ్డారని..ఆదరించిన ప్రజలను అణగదొక్కాలని ప్రయత్నిసైతే బొంద పెడతారని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ పాదయాత్ర వల్లే కాంగ్రెస్ పార్టీకి అధికారం 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశాన్ని 10.ఏళ్ల కాలంలో బీజేపీ సర్వనాశనం చేశారని.. దీనికి రాహూల్ గాంధీ నడుంబిగించి 150 రోజులపాటు 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారన్నారు. ఆ యాత్రలో ఎందరో డాక్టర్ లు,ఇంజనీర్లు, లాయర్లు, ఐఎఎస్లు, ఐపీఎస్లు, పీజీలు, పీహెచ్చీలు తోడుగా వచ్చారని భారతదేశంలో 52% బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉన్నామని,ఈ లెక్కల ప్రకారం రిజర్వేషన్ లు కేటాయించాలని వారు రాహూల్ గాంధీ దృష్టికి తెచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీని కాదని బీజేపీకి ఓటు వేస్తే ప్రజలు కార్పోరేట్ల దాష్టికానికి దాసోహం కాక తప్పదని ఆయన హెచ్చరించారు. జీవన్ రెడ్డిని గెలిపిస్తే కేంద్ర వ్యవసాయ మంత్రి అవుతారని, 43.ఏళ్లుగా జీవన్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారన్నారు. పదవిలో ఉన్నా..లేకున్నా ప్రజాసేవలో ఉన్నారని, రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణకు సబ్ కమిటీ వేశామని, పసుపు బోర్డు, గల్ఫ్ బోర్డు,మామిడి ప్రాసెస్ యూనిట్ ల ఏర్పాటు కావాలంటే కేంద్రంలో మనకంటూ ఓ వాయిస్ ఉండాలన్నారు. దీనికి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవరాల నుంచి 2.లక్షల మెజారిటీ సాధించాలని కోరారు. నేను కోరినట్టు మెజారిటీ ఇస్తే..మీరు కోరినట్టు నిధులు ఇస్తామని రేవంత్ రెడ్డి మాటిచ్చారు. జనజాతరకు జనాలను సమీకరించిన జువ్వాడి నర్సింగరావును అభినందిస్తూనే..జీవన్ రెడ్డిని గెలిపించే బాధ్యతను కూడా తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటి మంత్రి శ్రీధర్ బాబు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర జువ్వాడి కృష్ణారావు, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి, పీసీసీ సభ్యులు సుజీత్ రావు, రాష్ట్ర నాయకులు కోమిరెడ్డి కరమ్ చంద్, చేన్నమనేని శ్రీనివాసరావు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

---



## సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో ఏర్పాట్ల పరిశీలన

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** షాపూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గ ఇంఛార్జ్ హన్మంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కోఆర్డినేటర్ శోభారాణి, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

## 5నుంచి పోపా ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఈ నెల 5వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్ తెలిపారు. స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు నిర్వహణ కోసం మహర్షి విద్యాలయంలో విషయ బోధకులచే కార్యశాల (వర్క్ షాప్) ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల ఉన్న వ్యాకులతను తొలగించడానికి మరియు బాషా నైపుణ్యాలను పెంచడం కోసం ఈ కార్యక్రమం తీసుకున్నట్లు వివరించారు. నెల రోజుల పాటు ప్రతి దినం తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 మంది ఇంగ్లిష్ విషయ నిపుణులతో ఆంగ్ల విద్య బోదిస్తున్నట్లు పేర్కొన్నారు. కోర్సు డైరెక్టర్స్‌గా ప్రముఖ ఆంగ్ల భాష బోధకులు బూర శ్రీనివాస్, చేరాల తిరుపతి లను నియమించినట్లు వివరించారు. కార్యక్రమంలో పోపా సభ్యులు గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, బూర శ్రీనివాస్, చేరాల తిరుపతి, కోక్కుల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, బైరి రవీందర్, జయరాం, ఆడేపు వేణు, ఎం.వెంకటేశం, ఎం. మహేష్, కె.దత్తు పాల్గొన్నారు.



---



## పారిశుధ్య కార్మికులకు సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మేడే దినోత్సవం పురస్కరించుకొని అభయహస్తం ఫౌండేషన్ నిర్వాహకులు బర్ల మధు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానించారు. మే డే సందర్భంగా వారికి తన వంతుగా సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ ఎంపీటీసీ కొట్టం మనోహర్ కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, మాజీ జెడ్పిటిసి శివరాజ్ దేశాయ్, మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, జిల్లా మైనార్టీ కార్యదర్శి వాహిద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ పారిశుద్ధ కార్మిక తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి

**ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు తర్ఫీదులో కలెక్టర్ అనురాగ్ జయంతి**



**తెలంగాణ ప్రభ, సిరిసిల్ల/వేములవాడ :** లోక్ సభ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్(ఈసీ) మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు , ఓపీఓలకు సిరిసిల్ల పట్టణంలోనీ గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ డే రోజు ప్రిసైడింగ్ ,సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ, నిబంధనల పై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు అవగాహన కలిగి ఉంటే నమ్మకం తో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ ఫర్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ బుక్ లోని అన్ని నిబంధనలను జాగ్రత్తగా చదవాలని సూచించారు.

ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమిషన్ అందించే పుస్తకాలను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్, నిబంధనలు హైలైట్ చేసుకోవాలని, మనం నిబంధనల ప్రకారం ప్రవర్తిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని స్పష్టం చేశారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటరు గోప్యంగా తన ఓటు హక్కు వినియోగించేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు తీసుకోవాల్సిన చర్యలు, వారికి ఉన్న హక్కులు, బాధ్యత లను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని పేర్కొన్నారు. మాక్ పోలింగ్ కు ఏజెంట్లు రాకపోతే అనుసరించాల్సిన విధానం, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ పూర్తి అయిన తర్వాత చేయాల్సిన పనులపై వివరించారు. పోలింగ్ రోజు ఏమైనా సందేహాలు ఉన్న, సమస్యలు ఎదురైనా సెక్టార్ అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఈ శిక్షణ కార్యక్రమాలు గురువారం కూడా కొనసాగనున్నాయి. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఏఆర్ఓలు పూజారి గౌతమి, రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, సీపీఓ పిబి శ్రీనివాస చారి, తహసీల్దార్లు షరీఫ్ మొహినోద్దీన్, మహేష్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మేడే దినోత్సవ వేడుకలు

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో మే 1 అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లో భాగంగా హమాలి కార్మికులు కార్మిక కర్షక కష్టజీవుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదంతో సీపీఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం అనేక చరిత్రగా, పోరాటాలు నిర్వహించిందని పెట్టుబడి దారీ విధానం సామ్రాజ్యవారంగా ఎదిగి ప్రపంచీకరణ వైపు ప్రయాణం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని నిరంతరం కార్మిక సమస్యలతో పోరాడుతూ కార్మికుల హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్ గణప శివ జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ ధర్మారెడ్డి నాగరాజు, మాజీ ఎంపీటీసీ బుస్స స్వప్న లింగం, కడారి రామయ్య, రాయిపల్లి కృష్ణారెడ్డి, బండి భాస్కర్, దుబ్బాక శ్రీనివాస్, ధర్మారెడ్డి ప్రశాంత్, గణప జీవన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గొల్ల రాములు, క్యాషియర్ పాతూరి సురేందర్ రెడ్డి, కోశాధికారి బంద ఎల్లయ్య, కాసాని మహేష్, పాతూరి బాల్ రెడ్డి,గణప వెంకట్ రెడ్డి, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

**జీపీ యూనియన్ ఆధ్వర్యంలో**

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ మండల యూనియన్ అధ్యక్షురాలు వాగ్మారి రాజేశ్వరి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి నన్నే సాబ్, శేఖర్ రజిని, సందీప్, జాకీర్ హుస్సేన్, శంకర్, వసరం, జబీర్, సావిత్రి, సాయవ్వ, లలిత, మాధవి, బ్రహ్మం, పోశెట్టి, మల్లేష్ పాల్గొన్నారు.

**జీడిమెట్లలో..**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జీడిమెట్ల లోని ఈస్ట్ కోస్ట్ మాగ్నెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకల లో పాల్గొని జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ సభ్యులు ఎన్ శ్రీనివాసరావు, అమూల్, ప్రసాద్, వివేక్, ప్రసన్న జీత్, డి.అశోక్ పాల్గొన్నారు.



## విద్యార్థినికి సన్మానం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మన ఆదర్శ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించిన మన రహీంఖాన్ పేట విద్యార్థి గాదె.పావనిని గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిల్లమీద పరుశురాం, మాజీ ఉప సర్పంచ్ బత్తిని కావ్య, స్వామి, కూస నరేష్, తోత్తుల ఎల్లయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వరాల రాజు, బత్తిని వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి శ్రీధర్ బాబు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం నెలకొల్పిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ను రద్దు చేయబోదని, మరిన్ని సంక్షేమ పథకాలతో స రికొత్త బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ రూపుదిద్దు కుంటుందని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి గృహంలో బ్రాహ్మణ సం ఘ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుద్దుల శ్రీధర్‌బాబు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి బలపరచాలని కోరారు. కార్యక్రమంలో గోలపాటి కృష్ణమోహన్, సర్వేపల్లి రమేష్ కుమార్, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారీ, తులసి శ్రీనివాస్, మంగు రాఘవరావు నగరంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ ఇంటింటి ప్రచారం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్, సూరారం డివిజన్‌లలో శ్రీకృష్ణనగర్, సంజయ్ గాంధీనగర్, మార్కండేయనగర్, నెహ్రూ నగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవభూమి నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఉషోదయ కాలనీలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, ఆధ్వర్యంలో నూతనంగా బీజేపీ లో కి చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి కూడా మోడీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ప్రతి ఒక్కరూ నన్ను ఆశీర్వదించి కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, వెంకట్‌రెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, బక్క శంకర్‌రెడ్డి, శేఖర్‌యాదవ్, కట్ట కుమార్, సురేష్‌గౌడ్, దుర్యోదన్ రావు, పన్నారెడ్డి, సాయి ప్రతాప్, నార్లకంటి దుర్గయ్య, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే దినోత్సవం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రం లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర గీతా పనివార సంఘం ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని మేడే దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ పార్టీ జెండాను సీపీఐ మండల కార్యదర్శి విట్టల్‌గౌడ్ ఆవిష్కరించి, ఏఐటీయూసీ జెండాను నల్లగంగాధర్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘం జెండాను పని వాళ్ళ సంఘం నాయకులు కల్లూరు సాయగౌడ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సహకార సంఘ చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్‌చౌదరి, మాజీ జెడ్పీటిసి శివరాజ్ దేశాయ్, శ్రీనివాసరావు, కిషోర్ బాబు, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సున్నం శరత్ భరత్, జుజ్జల రాజు, బుడాల రాములు, గీతా పని వాళ్ళ సంఘం నాయకులు పండరిగౌడ్, గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.